మనసున్న మారాజుకి అశ్రునివాళి



డా॥ వై.యస్. అభిషేక్ రెడ్డి గారు

జననం:
27.04.1988

S/O వై.యస్. మదన్ మోహన్ రెడ్డి, పులివెందుల
రాష్ట్ర కార్యదర్శి: వై.యస్.ఆర్.సి.పి. వైద్యుల విభాగం

మరణం:
10.01.2025

సంకల్ప బలంతో వైద్యుడయ్యారు... వైద్య వృత్తిలో నిబద్ధతతో అంకితమయ్యారు...
అంతటితో ఆగలేదు.. రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు..
వై.యస్.ఆర్.సి.పి.లో సైనికుడై కదిలారు.. అందరినోటా ఆత్మీయుడు అనిపించుకున్నారు..
రెండు రంగాలను సమన్వయం చేసుకొంటూ... తనైదన ముద్రతో ప్రత్యేకత చాటుకున్నారు..
ఉజ్వల భవిష్యత్ దిశగా అడుగిడుతున్న వేళ.. విధికి కన్నుకుట్టిందేమో..
ఆ యువకుడిని తీవ్ర అనారోగ్యం పాలు చేసింది... చివరికి ఆయన ప్రాణాలను కబళించింది...
ఆయనే... శ్రీ వై.యస్. అభిషేక్ రెడ్డి

అంత్యక్రియలు : 11.01.2025 శనివారం మ॥ 2 గం॥ లకు అంబకపల్లి రోడ్డులోని స్వగహము నుండి అంతిమ యాత్ర బయలు దేరి స్థానిక వై.యస్. కుటుంబ సభ్యుల సమాదుల తోట యందు జరుగును

శోకతప్త హృదయాలతో ...

వై.యస్. కుటుంబ సభ్యులు

క్లుప్తంగా

నూతన నియామకం


మద్దెల సురేష్ బాబు

కడప కార్పొరేషన్: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా జిల్లాకు చెందిన మద్దెల సురేష్ బాబు నియమితులయ్యారు. ఆ సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల హకర్కుల పరిరక్షణ ఉద్యమం 1920లో ప్రారంభమైందని, 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. వినియోగదారులకు ఉన్న హక్కులపై ప్రజల్లో అవగాహన తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చిన జాతీయ చైర్మన్ సాయి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఐచర్ వాహనం బోల్తా



ఒంటిమిట్ట : మండలంలోని చెర్లోపల్లి సమీపాన ఉన్న నేషనల్ హైవే రోడ్డుపై శుక్రవారం ఐచర్ వ్యాన్ టైరు పగిలి వాహనం బోల్తాపడింది. తిరుపతి నుంచి కడపకు సన్ డ్రాప్ గోల్డ్ ఆయిల్ తీసుకొని ఐచర్‌వ్యాన్ బయలుదేరింది. ఒంటిమిట్ట మండలం, చెర్లోపల్లి గ్రామ సమీపం వద్దకు రాగానే టైర్ పగిలి వ్యాన్ బోల్తా పడింది. సుమారు 300 నూనె డబ్బాలు కిందదపడిపోయాయి. డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ఒంటిమిట్ట సిఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

రిమ్స్ మార్చురీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం


మార్చురీలో వున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కడప అర్బన్: కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డిసెంబర్ 4న అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి (35) చేరాడు.చికిత్స పొందుతూ ఈనెల 5న మృతి చెందాడు. అతనికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే తగిన ఆధారాలతో తమను నేరుగా సంప్రదించాలనీ రిమ్స్ ఆర్ఎంఓ డాక్టర్. శ్రీనివాసులు తెలియజేశారు.

గుర్రంకొండలో పట్టుబడిన బియ్యం లారీ


గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ సమీపంలో బియ్యం లోడ్‌తో నిలబెట్టిన లారీ

రాయచోటి : రాష్ట్రం దాటి వెళ్తున్న బియ్యం లారీని విజిలెన్స్ పోలీసులు అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండల కేంద్రంలో స్వాధీనం చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి అనంతరం జమ్మలమడుగుకు చెందిన విజిలెన్స్ పోలీసులు పీడీఎఫ్ బియ్యం లారీ కర్ణాటక రాష్ట్రానికి వెళ్తున్నట్లు సమాచారం అందడంతో వెంటాడి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన లారీని గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిలబెట్టి పోలీసులకు తాత్కాలిక సమాచారం ఇచ్చామన్నారు. ఇదే విషయంపై గుర్రంకొండ పోలీసులకు వివరణ కోరగా విజిలెన్స్ పోలీసులు పట్టుకొని ఇక్కడ నిలబెట్టి వెళ్లారని, తమకు పూర్తి సమాచారం తెలియదని చెబుతున్నారు. విజిలెన్స్ పోలీసులు పట్టుకున్న లారీలో పీడీఎఫ్ బియ్యమా లేక అన్ని అనుమతులతో వెళుతున్న బియ్యమా అన్నది తేల్చాల్సి ఉంది.

జాతీయస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం

నిమ్మనపల్లె: జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే.సత్యనారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం డిసెంబర్‌లో అనంతపురం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నిమ్మనపల్లె మోడల్ స్కూల్ నుంచి సీనియర్ విభాగంలో ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కే.భవ్య శ్రీ, కె.సంధ్యలు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 17,18,19, తేదీలలో ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో జరిగే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యలోనే కాకుండా క్రీడల్లోనూ రాణిస్తున్న విద్యార్థినులను, అందుకు కృషి చేస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మణికుమార్ ను ప్రిన్సిపల్ కె ఎస్ ఎన్ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బందం అభినందించారు. జాతీయస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

కష్టతరం.. రైల్‌జర్నీ!



- పండగరోజు ఒకే ఒక్క ప్రత్యేకరైలు
- చాంతాడంత వెయిటింగ్ లిస్ట్
- అన్‌రిజర్వ్‌డ్ కోచ్‌తో డే ట్రైన్ రన్ చేయాలి


జిల్లా మీదుగా నడిచే ఎక్స్‌ప్రెస్‌రైలు


రైలులో ఫుట్‌బోర్డు ప్రయాణం తప్పనిసరి

మార్గం: ముంబై-చెన్నై
రైళ్లు: 30 (అప్‌అండ్ డౌన్)

రాజంపేట: సంక్రాంతి వచ్చిదంటే ఆ సందడవేరు. ఎక్కడా ఉన్న సెలవులు తీసుకుని సొంతూరుకు పోవాల్సిందే. పండుగకు కుటుంబసభ్యులందరితో సరదాగా గడపాల్సిందే. అయితే ముంబై-చెన్నై కారిడార్‌లోని గుత్తి-రేణిగుంట రైలుమార్గంలో వచ్చేందుకు..తిరిగి వెళ్లేందుకు ప్రయాణం కష్టతరంగా మారింది. పేద,మధ్యతరగతి ప్రయాణీకుల గురించి రైల్వేశాఖ పట్టించుకునే పరిస్థితిలోలేదు. తెలంగాణా, కర్ణాటకతోపాటు ఇతర రాష్ట్రాలలో ఉన్న వారు ప్రయాణానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

బెర్త్ దొరక్కపోయినా..

ఒక్కో బండిలో 500కు పైగా వెయింటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. రైళ్లలో పరిమితి కూడా దాటిపోయి రిగ్రెట్‌కు చేరింది.బెర్తు దొరక్కపోయినా వెయింటింగ్ లిస్ట్ టికెట్‌తో ఏదోలా ప్రయాణించేద్దామనుకునే వారికి ఆ అవకాశం కూడా లేకుండా ఉంది. నిరీక్షణ జాబితా చాంతాడంతా ఉంది.

మూడునెలల ముందు నుంచే..

సంక్రాంతి పండుగకు ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్నారు. ముందే రిజర్వేషన్లు ప్రారంభం కావడంతో ప్రయాణీకులు టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. మరొకందరు ముందురోజు ఓపెన్ అయ్యే తత్కాల్ మీదే ఆధారపడి ఉన్నారు. తత్కాల్‌లో అయినా టికెట్ దొరుకుతుందనే ఆశలో కొంతమంది ప్రయాణికులు ఉన్నారు.

ఆర్టీసీ, ప్రైవేటుబస్సులు,

రైలులో వెళ్లామనుకునే వారికి టికెట్లు దొరకకపోవడంతో ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, సొంత వాహనాలల్లో ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పండుగ సీజన్‌లో ఆర్టీసీతో పాటు ప్రైవేట్ ట్రావెల్స్ సాధారణం కంటే అధిక చార్జీలు వసూలు చేస్తాయి. దీంతో తక్కువ చార్జీతో రైలులో వెళదామనుకునేవారికి కొంత నిరాశ అనే చెప్పుకోవాలి.

నలుగురున్న సభ్యులు సొంతూరికి..

నలుగురు సభ్యులున్న కుటుంబం సొంతూరికి వెళ్లి రావాలంటే ఖర్చు ఎక్కువయ్యే పరిస్థితి నెలకొంది. ఇక రైలులో టికెట్లు దొరకలేని వారంతా బస్సు అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. రైల్వేశాఖ పండగ సీజన్ దృష్ట్యా ఏమైనా ప్రత్యేకరైళ్లు నడిపితే వాటిలో టికెట్లు బుక్ చేసుకుందామనే ఆశలు లేవు. ఎందుకంటే జిల్లా మీదుగా ప్రత్యేకరైళ్లు నడపడంలేదు. .

డే ట్రైన్ రన్ చేయాలని డిమాండ్..

ఉభయ జిల్లాలమీదుగా అన్‌రిజర్వ్‌డ్ డే ట్రైన్‌ను తెలంగాణాకు నడిపించాలనే డిమాండ్‌ను ప్రజాప్రతినిధులు రైల్వేబోర్డు దృష్టికి తీసుకెళ్లాలి. ఇలాంటి తరహాలో ఇప్పటికే తిరుపతి నుంచి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడమీదుగా నడిపిస్తున్నారు. ఇదే విధంగా రెగ్యులర్‌గా జిల్లామీదుగా తిప్పాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు అంటున్నారు.

పండుగ ముందురోజు ఒకే ఒక్కరైలు..

పండగ ముందురోజు ఒక్కే ఒక్కరైలును నడిపిస్తున్నారు. ఈనెల 12న (07212/07211) తిరుపతి-నాంపల్లె మధ్య ప్రత్యేకరైలును తిప్పనున్నారు. 12న నాంపల్లిలో రాత్రి 9.45 గంటలకు బయలుదేరి రాజంపేటకు ఉదయం 7.40 గంటలకు, తిరుపతికి 10గంటలకు చేరుకుంటుంది. బోగీ రోజున సాయంత్రం 4.35గంటలకు బయలుదేరుతుంది. మరుసటిరోజు ఉదయం 6గంటలకు నాంపల్లికి చేరుకుంటుంది.

ఉభయజిల్లాలకు మూడు రైళ్లు

తెలంగాణా నుంచి రెగ్యులర్‌గా ఉభయ జిల్లాలకు మూడు రైళ్లే నడుస్తున్నాయి. అవి చిత్తూర్తు -కాచిగూడ, నిజామాబాద్ టు తిరుపతి, చెన్నై ఎగ్మోర్ టు సికింద్రాబాద్ రైళ్లు. వీటికి యాత్రికుల తాకిడి అధికంగా ఉంటుంది. అటువంటప్పుడు సంక్రాంతి పండుగ సీజన్ ఈ రైళ్లలో బెర్త్ దొరికే పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో చెప్పగలం. బెంగళూరుకు అయితే రైలు లేదు. తిరుపతి నుంచి రావాల్సి ఉంటుంది.

సంక్రాంతి రద్దీ

13, 14, 15 తేదీల్లో సంక్రాంతి పండుగ నేపథ్యంలో వారంరోజుల ముందునుంచే రైళ్లలో రద్దీ తీవ్రంగా ఉంది. హైదరాబాద్ నుంచి ఉభయ వైఎస్సార్ జిల్లాలోని కడప, రాజంపేట, రైల్వేకోడూరు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, కమలాపురం, నందలూరు తదితర ప్రాంతాలకు వేలాది మంది కుటుంబాలు సంక్రాంతి పండుగకు వచ్చేందుకు కష్టాలు పడాల్సి వస్తోంది. తెలంగాణా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఉభయ వైఎస్సార్ జిల్లా వాసులు అనేక మంది వచ్చి, మళ్లీ వెళ్లేందుకు కూడా ముందుగానే రిజర్వేషన్ చేసుకున్నారు. కొందరికి వెయింటింగ్‌లిస్ట్ రాగా.. మరికొందరికి బెర్త్ దొరకలేని పరిస్థితులున్నాయి.

కోవిడ్-19 నుంచి నుంచి హాల్టింగ్ సమస్యలు

కరోనా ఫస్ట్‌వేవ్ నుంచి అనేక రైళ్లను రద్దీ చేసిన క్రమం.. పునరుద్ధరణ తర్వాత అనేక రైళ్లకు కొనసాగుతున్న హాల్టింగ్స్‌ను ఎత్తివేశారు. ఉభయజిల్లాలో అనేక స్టేషన్లలో ఇప్పటికీ హాల్టింగ్స్ లేకపోవడంతో తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు సొంతూరుకు చేరుకోవడానికి ఇక్కట్లకు గురికాక తప్పడం లేదు.

సంక్రాంతికి రావాలంటే చుక్కలు



సంక్రాంత్రికి రావాలంటే చుక్కలు కనిపిస్తాయి. కుటుంబసభ్యులు రైలులో రావాలంటే అడ్వాన్స్ రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అదృష్టం ఉంటే బర్త్ కన్ఫర్మ్ అవుతుంది. వైఎస్సార్, అన్నమయ్య జిల్లా మీదుగా నడిచే రైళ్లు యాత్రికులకే సరిపోవడంలేదు. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రైళ్లు నడిపించాలి. -బయనబోయిన గోపినాథ్, బీసీహెచ్ ఎలక్ట్రికల్ సంస్థ, మేనేజర్, హైదరాబాదు

రైలు ప్రయాణం గగనం



సంక్రాంతి పండగకు రావాలన్నా.. తిరిగి వెళ్లాలన్న వ్యయప్రయసాలకు గురికాకతప్పదు. రైలు ప్రయాణం రిజర్వేషన్ ఉంటే తప్ప పోలేం. జనరల్ బోగీలో ప్రయాణం ఇక చెప్పనక్కర్లేదు. గతంలో ఉన్న స్టాపింగ్స్ ఇప్పుడులేవు. ప్రయాణికుల సమస్యలను క్షేత్రస్థాయిలో రైల్వే పరిశీలించకపోవడం వల్లనే కష్టాలు. విమాన ప్రయాణం సులభంగా ఉందోమో కానీ రైలు ప్రయాణమే గగనంగా ఉంది. -బిల్లాన రేష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ వలంటీర్ల సంఘం, రాజంపేట

సమాచారం ఇవ్వడంలో.. సమన్వయలోపం



అధికారులతో సమీక్షిస్తున్న లంకా దినకర్, చిత్రంలో జిల్లా అధికారులు

- సమీక్షలో సంతృప్తి లేదు.... అన్ని శాఖల మధ్య సమన్వయ లోపం
- జిల్లాలో కేంద్ర, రాష్ట్ర పథకాలను అమలు చేయడంలో అధికారులు విఫలం
- 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్

రాయచోటి : అన్నమయ్య జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో వివిధ శాఖల మధ్య సమన్వయ లోపంతో సరైన సమాచారం అందడం లేదని 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మెన్ లంకా దినకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. లంకా దినకర్‌మాట్లాడుతూ జిల్లా సమీక్షలో భాగంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అధికారుల మధ్య సమన్వయ లోపం జిల్లా అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం 1, 2, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం సూర్యఘర్ పథకం, తదితర పథకాల అమలులో లోపం కనిపిస్తోందన్నారు. మన్ రెగ్గాకు రూ.300 వేతనం రావాల్సి ఉండగా.. రూ.259గా ఉందన్నారు. రాబోయే రెండు నెలల కాలంలో సాధ్యమైనంత ఎక్కువ మందికి పనులు కల్పించి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ అంశంలో సరైన నివేదికలు రూపొందించాలని, నీటి వనరుల లభ్యత ఆధారంగా పూర్తిచేయాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు మెరుగుపరచుకోవాలని, ప్రతి పంచాయతీకి ఒక డ్రోన్ కేటాయించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలు అందరికీ అందేలా విద్యుత్తు, సెర్ప్, మెప్మా శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాకు విచ్చేసిన 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్‌కు స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి, జేసీ ఆదర్శ రాజేంద్రన్‌లు స్వాగతం పలికారు.

నేటి నుంచి ఆర్టీసీ సంక్రాంతి సర్వీసులు

- తిరుగు ప్రయాణంలో 16 నుంచి 20 వరకు ప్రత్యేక సర్వీసులు
- మరోవైపు ట్రావెల్స్ యాజమాన్యాల బాదుడు



ఆర్టీసీ బస్సులు

కడప కోటిరెడ్డిసర్కిల్: సంక్రాంతి హిందువులకు అతి ముఖ్యమైన పండుగ. ఉద్యోగ, వ్యాపారరీత్యా అధిక శాతం మంది సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఒకవైపు ప్రైవేట్ ట్రావెల్స్ బాదుడు, మరోవైపు రైల్వేలో చాంతాడంత రిజర్వేషన్లు ఉండడంతో ఇంకోవైపు కార్ల బాడుగలు భరించలేక సతమతమవుతున్నారు. ఒకవైపు పండుగకు వెళ్లి రావాలన్న ఉద్దేశంతో ఆర్టీసీ సాధారణ చార్జీలకే ప్రత్యేక సర్వీసులను నడుపుతుండంతో అనేక మంది ఆర్టీసీ వైపు మొగ్గుచూపుతున్నారు.

జిల్లాలోని అనేక మంది ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నారు. పెద్ద పండుగకు సొంతూరికి వచ్చి వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో పర్యవేక్షణ కోసం ఆర్టీసీ అధికారులను నియమించారు. జిల్లాలోని కడప, బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల డిపోల నుంచి ప్రత్యేక సర్వీసులను నడపాలని అధికారులు నిర్ణయించారు. ప్రయాణికుల సంఖ్య ఆధారంగా ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ముందస్తుగా ప్రణాళికలను సిద్ధం చేశారు. ప్రత్యేక బస్సులు నడిపే అంశంపై అధికారులు పూర్తి స్థాయి ఆదేశాలుజారీ చేశారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి బస్సు సర్వీసులు ఉండేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నైలకు ప్రత్యేక సర్వీసులను పంపించారు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రయాణికుల నడ్డి విరిచే చర్యలు చేపట్టారు.

- శనివారం నుంచి 13వ తేదీ వరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను ఆయా నగరాలు, ప్రాంతాలకు నడుపుతోంది. అలాగే పండుగకు వచ్చిన వారికి తిరిగి వారి గమ్య స్థానాలకు 16 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ఈనెల 13 నుంచి కడప రీజియన్‌లోని ఎనిమిది డిపోల నుంచి హైదరాబాద్‌కు 111, బెంగళూరు 81, విజయవాడ 30, చెన్నై 12తోపాటు తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురానికి 60 బస్సులు కలిపి మొత్తం 294 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని సర్వీసులు నడిపేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

ప్రైవేట్ దోపిడీ

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు దోపిడీకి సిద్ధమయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై సర్వీసులకు అధిక మొత్తంలో ఛార్జీలు వసూలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. కడప నుంచి హైదరాబాదుకు ఆర్టీసీ సూపర్ లగ్జరీలో రూ. 700, ఇంద్రలో రూ. 940, స్టార్ లైనర్‌లో రూ. 990 టిక్కెట్‌ధర ఉండగా ప్రైవేట్ ట్రావెల్స్‌లో రూ. 1500 నుంచి రూ. 2500-3000 వరకు వసూలు చేస్తున్నారు. అలాగే కడప నుంచి బెంగళూరుకు ఆర్టీసీ సూపర్ లగ్జరీలో రూ.540, ఇంద్రలో రూ. 650, అమరావతికి రూ.850 ఉండగా, ప్రైవేట్ బస్సుల్లో రూ. 1500-2000 వరకు డిమాండ్ చేస్తున్నారు. కడప నుంచి చెన్నైకి ఆర్టీసీలో రూ. 480 చార్జి ఉండగా ప్రైవేట్ ట్రావెల్స్ వారు రూ. 1500-2000 వరకు వసూలు చేస్తున్నారు. ప్రయాణికుల అవసరాన్ని బట్టి టిక్కెట్ రేట్లను ఇష్టానుసారంగా పెంచుతున్నారు. గత్యంతరం లేక వేలాది రూపాయలు వెచ్చించి వెళ్లాల్సి వస్తోంది.

నల్లబ్యాడ్జీలతో కార్మికుల నిరసన

- సమ్మెకు మద్దతు పలికిన ఉద్యోగ సంఘాల నాయకులు
- సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఓబులేసు

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీ నందు ఉద్యమం చేస్తున్న కార్మికసంఘాల నాయకులు శుక్రవారం సీపీఓ సుదర్శన్‌రెడ్డితో శుక్రవారం సమావేశమయ్యారు. స్థానిక ఏపీఎండీసీ కార్యాలయంలో జరిగిన చర్చలు జోరుగా సాగాయి. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని చెబుతూ.. ఈ నెల 16వతేదీ నుంచి సమ్మె చేపడతామని ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షుడు ఓబులేసు మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, గనుల విస్తరణలో ఇల్లు, భూములు కోల్పోయిన కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామ కమిటీతో చేసుకన్న ఒప్పందం ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే పర్మినెంట్ అయిన వారికి ప్రమోషన్స్ రివైజ్డ్ పే స్కేల్ అమలుచేయాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా యాజమాన్యం చర్యలు తీసుకోకపోతే 16వ తేదీనుంచి సమ్మె నిర్వహిస్తామని, ఇందుకు సీఐటీయూ మద్దతునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాధాకృష్ణ, సీహెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజనేయులు, యూనియన్ నాయకులు ఆర్.వెంకటేష్, ఎస్.శ్రీలక్ష్మి, రాధాకుమారి, తదితరులు పాల్గొన్నారు.


ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

జేసీబీతో ఇంటి నిర్మాణాల కూల్చివేత

గుర్రంకొండ : అన్నమయ్య జిల్లా గుర్రంకొండ పంచాయతీ తలారివాండ్లపల్లెలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిని శుక్రవారం జేసీబీతో కూల్చివేయించారు. గ్రామానికి చెందిన జెరిపిటి రామ్మోహన్ కొంత కాలం కిందట ఇంటి నిర్మాణం చేపట్టారు. అక్కడ ఇల్లు కట్టవద్దంటూ గత కొంత కాలంగా అధికార పార్టీ నేతలు అడ్డుతగులుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉన్నపాటుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు జేసీబీతో వచ్చి కొంత భాగం ఇంటి నిర్మాణాలను తొలగించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకని జేసీబీని అడ్డుకొనే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చెలరేగి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకొన్న ఎస్ఐ మధు రామచంద్రుడు తమ సిబ్బందితో కలసి ఇరువర్గాలతో చర్చలు జరపడంతో వివాదం సద్దుమణిగింది.



తలారివాండ్లపల్లెలో జేసీబీతో ప్రహరీని కూలుస్తూ...

వడ్డెర్లను విస్మరించి ఓబన్న జయంతోత్సవం

- ఎస్టీ జాబితాలో చేర్చాలన్నది చిరకాల వాంఛ
- అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి
- రెణకె సిఫార్సులు అమలు చేయాలి
- నేడు వడ్డె ఓబన్న జయంతి



కడప సెవెన్‌రోడ్స్: ప్రతిఏటా జనవరి 11వ తేదీ వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జయంతి ఉత్సవాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖకు ఆదేశాలు పంపింది. రాయలసీమ తొలి తరం స్వాతంత్ర్య యోధుడు జయంతిని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే నిర్వహిస్తోంది. ఆలస్యంగానైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడం సంతోషం. అయితే వడ్డెర్లు ఎదర్కొంటున్న సమస్యలను విస్మరిస్తూ ఓబన్నజయంతి నిర్వహించడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓటుబ్యాంకు రాజకీయాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరుల్లో వడ్డె ఓబన్న ఒకరు. కోవెలకుంట్ల తాలూకా ఉయ్యాలవాడ గ్రామం ఆనాడు కడపజిల్లాలో ఉండేది గనుక ఓబన్నను ఈ జిల్లా ముద్దుబిడ్డగా భావించవచ్చు. నాటి ఈస్ట్ ఇండియా పాలనలో ఈ ప్రాంత రైతులు బాగా ఇబ్బందులు పడ్డారు. కరువులు, అధిక భూమిశిస్తులు భరించలేక గ్రామాలు వదిలి వెళ్లారు. కుంపిణీ ప్రభుత్వ విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్న సమయంలో నరసింహారెడ్డి తిరుగుబాటుకు తెర లేచింది. కల్వటాల, ముక్కమల్ల, సంజామల, కానాల తదితర గ్రామాల నుంచి వడ్డెర, చెంచు, బోయ వంటి మిలిటెంట్ ట్రైబల్ కులాలకు చెందిన వారు ఈ తిరుగుబాటులో క్రియాశీలంగా పాల్గొన్నారు. రైతులు, కట్టుబడులు అంతా కలిపితే సుమారు 9 వేల మంది సైన్యం ఉంటుందని అంచనా. 1846 జులైలో ప్రారంభమై అక్టోబరులో ముగిసిన ఈ తిరుగుబాటులో వడ్డె ఓబన్న సైనాధ్యక్షునిగా పనిచేశారని చెబుతారు. ఆంగ్లేయ పాలనలకు వ్యతిరేకంగా జరిగిన ఈ తిరుగుబాటులో వీరోచితంగా పోరాడిన వడ్డె ఓబన్న అందరికీ స్ఫూర్తిదాయకం.

ఓటుబ్యాంకు రాజకీయాలు

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న జయంతోత్సవాన్ని నిర్వహించడం వెనుక ఓటు బ్యాంకు రాజకీయాలే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. నాటి బ్రిటీషు పాలకులు వడ్డెర్లను నేర కులస్తులుగా పరిగణించారు. మద్రాసు ప్రెసిడెన్సీలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ 1871 అనే దుర్మార్గమైన చట్టాన్ని తీసుకొచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించాక 1952 ఆగస్టు 31న ఈ చట్టం రద్దయింది. వడ్డెర్లను ట్రైబల్స్‌గా పరిగణించేవారు. వడ్డెర్లు తదితర డి నోటిఫైడ్ నొమాడిక్ అండ్ సెమి నొమాడిక్ ట్రైబ్స్ విద్యార్థుల కోసం రాష్ట్రంలో ఇప్పటికీ ప్రత్యేక హాస్టళ్లు ఉన్నాయి. ఉమ్మడి కడపజిల్లాలోని లక్కిరెడ్డిపల్లె ప్రాంతంలో నేటికీ ఒక హాస్టల్ ఉంది. దీన్నిబట్టి పరిశీలిస్తే వడ్డెర్లను తొలుత ట్రైబల్స్‌గా పరిగణించేవారని స్పష్టమవుతోంది. ఆ తర్వాత కాలంలో అనంతరామన్ కమిషన్ ఏర్పాటు కావడంతో వీరిని బీసీ-ఏ జాబితాలో చేర్చడంతో అన్యాయం జరిగింది. తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర్లు చాలా ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. నేటికీ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వీరు ఎంతో వెనుకబడి ఉన్నారు. 2007లో బాలకృష్ణ రెణకె కమిషన్ ఏర్పాటు చేశారు. వడ్డెర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాన్ని ఉండాలని ఆ కమిషన్ చేసిన సిఫార్సులు కేంద్ర ప్రభుత్వం వద్దే ఉన్నాయి తప్ప అమలుకు నోచుకోలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానించి కేంద్రానికి నివేదించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వడ్డెర్ల సాధికారతకు చర్యలు తీసుకోవడంతో పాటు ఒకే పర్యాయంలో ఇద్దరికి శాసనమండలి సభ్యత్వాలు కల్పించి రాజకీయ ఉన్నతికి కృషి చేశారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సైతం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామిని పునరుద్ఘాటించారు. అయితే ఆ దిశగా చర్యలు మాత్రం ఇప్పటివరకు తీసుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ రాష్ట్ర శాసనసభలో తీర్మానం ఆమోదించి దాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వడ్డెర్లు కోరుతున్నారు. అలాగే అటకెక్కిన రెణకె కమిషన్ సిఫార్సుల అమలుకు రాష్ట్రంలోని కూటమి నేతలు కేంద్రంలో తమ పలుకుబడిని ఉపయోగించాలంటున్నారు. బీసీలే తమ పార్టీకి వెన్నముక అంటూ తరుచూ మాట్లాడే ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ పదవుల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. వడ్డెర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహించడమంటే తమ జాతిని వంచించడమేనని పలువురు పేర్కొంటున్నారు.

11న వడ్డే ఓబన్న జయంతి ఉత్సవం


వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న వడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు

రాయచోటి (జగదాంబసెంటర్) : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏపీ వడ్డెర విద్యా వంతుల వేదిక నాయకులు పిలుపునిచ్చారు. రాయచోటిలోని వడ్డెర విద్యావంతుల వేదిక కార్యాలయంలో శుక్రవారం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ముందస్తు జయంతి నిర్వహించారు. రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారితో పోరాటం చేసి 39 సంవత్సరాలకే వీరమరణం పొందిన వడ్డే ఓబన్నను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమన్నారు. ఆయన పుట్టినరోజు జనవరి 11న జయంతి ఉత్సవాలు చేయాలని జీఓ జారీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా రెడ్డయ్య, కుంచపు రెడ్డయ్య, రామకృష్ణ, గాలివీడు శ్రీనివాసులు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యలమందరావుకు డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్‌: వాణి జ్యవరంగా లభించే సాధారణ ప్రారంభ పదా ర్థాలు, పర్యావరణ అను కూల సింథటిక్ పద్ధతు లను ఉపయోగించి అరు దైన హెట్రో సైకిల్ నాటిక్ సమ్మేళనాల కను గొన్నందుకు వైవీయూ పీజీ కళాశాల రసా యన శాస్త్ర శాఖ స్కాలర్ కె.యలమందరావుకు యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. రసాయన శాస్త్ర విభాగ ఆచా ర్యులు ఎ.జి.దాము పర్యవేక్షణలో 'డెవలప్మెం ట్ ఆఫ్ కినిటోలోనిక్ బేస్డ్ మాలిక్యులర్ హైబ్రిడ్స్ యాజ్ ఇన్నవేటివ్ మల్టీ టార్గెట్ డైర క్టెడ్ లిగాండ్స్ ఫర్ ద ట్రీట్మెంట్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్' అనే అంశంపై పరిశోధన చేసిన సిద్ధాం త గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పిం చారు. కె.యలమందరావుకు డాక్టరేట్ సర్టిఫికె ట్ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు జారీ చేశారు.

నేడు, రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

కడప కల్చరల్‌: సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకుని శని, ఆదివారాల్లో కడప నగరంలో భారీగా ముగ్గుల పోటీ నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కడప శిల్పా రామంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వ హించనున్నామని శిల్పారామం ఏఓ శివప్ర సాద్ రెడ్డి తెలిపారు. ముగ్గుల పోటీకి నేరుగా హాజరుకావచ్చు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. విజేత లకు రూ. 5, 3, 2 వేలు చొప్పున, 20 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారు.

– ఇంటాక్, లయన్స్‌క్లబ్‌ఆఫ్ కడప అన్న మయ్య, కడపజిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిసి ఆదివారం ఉదయం 8.30 గంటలకు నగ రంలోని పోలీసు పెరేడ్ మైదానంలో ముగ్గుల పోటీ నిర్వహించనుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.5 , 3, 2 వేలు చొప్పున ఇవ్వడంతోపాటు 25 మందికి ప్రో త్సాహక బహుమతులు ఇవ్వనున్నారు. పాల్గొ న్న ప్రతి ఒక్కరికీ పండుగ బహుమతి పేరి ట కానుకను ఇవ్వనున్నారు. ముగ్గుల పోటీలో పాల్గొనదలిచిన వారు శనివారం సాయంత్రం లోగా సెల్ఫోను 98855 86825 నెంబరులో నమోదు చేసుకోవాలి. లేదా నేరుగా వచ్చి పోటీలో పాల్గొనవచ్చు. రంగు పొడులు, ముగ్గుపిండి పోటీదారులే తెచ్చుకోవాలి.

మాతృభాషాభివృద్ధి దిశగా మహాసభలు



విజేతలైన విద్యార్థులతో నిర్వాహకులు

కడప కల్చరల్‌: మాతృభాషను అభివృద్ధి చేసే దిశగా ఫిబ్రవరి 8, 9 తేదీల్లో నిర్వహించనున్న వైఎస్సార్ జిల్లా రచయితల మహాసభలను రూపొందిద్దామని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలి పారు. శుక్రవారం కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.సూర్య రావు ఆధ్వర్యంలో జిల్లా రచయితల సంఘం సభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి సిరివేణి, తెలుగు అధ్యాపకులు మార్తల శ్రీనివాస రెడ్డి పర్యవేక్ష ణలో కవితా పోటీలు నిర్వహించారు. వంద మందికి పైగా మహిళలు పాల్గొని పర్యావరణం – పరిరక్షణ అనే అంశంపై కవితలు రాయడం, వారికి తెలుగుభాష, కవిత్వంపై మక్కువను తెలుపుతోందన్నారు. పోటీల్లో బహుమతులు సాధించిన ప్రహర్షిత, షేక్ ఆయేషా, విజయశ్రీ లకు రూ. 3000, 2000, 1000 నగదు బహు మతులు మహాసభల్లో అందజేస్తామన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి



టీ షర్టులు పంపిణీ చేస్తున్న శాప్ మాజీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్

కడప కార్పొరేషన్‌: భారతీయ సంస్కృతీ, సం ప్రదాయాలు ఎంతో గొప్పవని వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ యువ నాయకులు, శాప్ మాజీ డైరె క్టర్ డేనియల్ ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్ర వారం నగర పరిధిలోని విశ్వనాథ పురంలో ఆ గ్రామ యువత ఆధ్వర్యంలో ముందస్తు సం క్రాంతి సంబరాలు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి పౌరులని, విద్యలో, ఆటల పోటీ లలో ప్రతిభను చాటి ఉన్నత స్థాయికి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఉచిత పేద పిల్లలకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉపసంహరించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్‌: ఇటీవల విడుదల చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబం ధనలు 2025 ముసాయిదాను ఉపసంహరిం చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఎస్ఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివా సులు రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డారు.

వైకుంఠవాసా...శ్రీ వెంకటేశా..



గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న కడప రాయుడు



దేవుని కడపలో వైకుంఠ ద్వారం వద్ద క్యూలో వేచివున్న భక్తులు

– వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం
– భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

కడప కల్చరల్‌ : ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వ దినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. శుక్ర వారం ప్రజలు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వ హించారు. దాదాపు జిల్లాలోని అన్ని వైష్ణవాలయా లలో ఉదయం 5 గంటల నుంచి భక్తులను దర్శ నానికి అనుమతించారు. ప్రతి ఆలయంలో వైకుంఠ ద్వారాన్ని విశేషంగా అలంకరించి స్వామి, అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. వైకుంఠ (ఉత్తర) ద్వారం లేని ఆలయాలలో ప్రత్యేకంగా అలాంటి ద్వారం ఏర్పాటు చేసి అందులో నుంచి భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పించారు.

– జిల్లాలోని ప్రముఖ వైష్ణవాలయం దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వారాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం 5 గంటల నుంచి దర్శనానికి అనుమతించినా తెల్ల వారుజాము 3 గంటల నుంచే భక్తులు వైకుంఠ ద్వారం వద్ద దర్శనం కోసం వేచి ఉన్నారు. అటు స్వామి ఆలయం నుంచి పాతకడప రోడ్డులోని శివాలయం వరకు భక్తులు బారులు తీరి ఉండగా, ఇటు నగరానికి వచ్చే రోడ్డు కూడా రద్దీగా కనిపిం చింది. సూర్యోదయానికి ముందే దేవుని కడపలో స్వామికి హారతులిచ్చి తొలి దర్శనం వేకువ భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలో ఉన్నారు. ఆలయంలో మూలమూర్తిని దర్శించేందుకు కూడా భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరి వేచి ఉన్నారు. వికలాంగులను నేరుగా వైకుంఠ ద్వారం వద్దకు అనుమతించి సులభంగా దర్శనం కల్పించారు. చలి ఎక్కువ ఉన్నా కూడా లెక్కచేయకుండా భక్తులు తెల్లవారుజా మున 4 గంటలకే వచ్చి క్యూలైన్లలో వేచి ఉండడం విశేషం. జిల్లా జడ్జి శ్రీదేవి దంపతులు ఈ సందర్భం గా వైకుంఠ ద్వారం నుంచి స్వామిని దర్శించుకుని అనంతరం మూలమూర్తుల దర్శనం చేసుకుని పూజలు చేశారు. ఇంకా పలువురు ప్రముఖులు స్వామి దర్శనం చేసుకున్నారు.

– కడప నగరం గడ్డిబజారులోని శ్రీ సత్యనారా యణ స్వామి ఆలయం, జయనగర్ కాలనీలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, బీకేఎం వీధిలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం, రవీంద్రనగర్‌లోని శ్రీ రామాంజనే యస్వామి ఆలయం, హౌసింగ్‌బోర్డు రామాలయం తదితర ఆలయాలలో కూడా భక్తులు వైకుంఠ ద్వారం నుంచి దైవ దర్శనం చేసుకున్నారు. చిన్న చౌకులోని శ్రీ బాల పోలేరమ్మ ఆలయంలో అమ్మవారిని గోదాదేవిగా అలంకరించారు. స్థానిక భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అలంఖా న్‌పల్లె వెంకటేశ్వరస్వామి ఆల యం వద్ద కూడా ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తుల సంఖ్య విశేషంగా కనిపించింది. కడప నగ రంతోపాటు సమీప గ్రామాలకు చెందిన భక్తులు కూడా పెద్ద సంఖ్యలో రావడంతో ఆ ప్రాంతమంతా తెల్లవారుజామునే సందడి నెలకొన్నది. వైకుంఠ ద్వారంలో ఏర్పాటు చేసిన స్వామి అలంకారాన్ని తిలకించి భక్తులు తన్మయులయ్యారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



శాంతినికేతన్ హైస్కూల్లో భోగిమంటలు వేస్తున్న విద్యార్థులు



సాంప్రదాయ దుస్తులతో యస్వీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు



బహుమతులను ప్రదానం చేస్తున్న శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ శ్రీనివాసులు



సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు వేస్తున్న యువతులు

కడప ఎడ్యుకేషన్‌: కడప నగరంలోని శాంతినికేతన్ హైస్కూల్‌తోపాటు యస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిని కేతన్ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎస్‌పీఎస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో భోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలను ఆహ్లాదంగా నిర్వ హించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే యస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులం తా సాంప్రదాయ దుస్తులతో వచ్చి ముగ్గులను తీర్చిదిద్దారు. అనంతరం బొంగరాలు, డికోరి, గాలి పటాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు సం క్రాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్ర మంలో పోగ్రాం కో ఆర్డినేటర్ నాగేంద్ర, షఫీ, శిల్పాలతోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందువుల సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ అని శ్రీనివాస ఇంజనీ రింగ్ కళాశాల చైర్మన్ బి. శ్రీనివాసులు పేర్కొ న్నారు. కడప నగర శివార్లలోని శ్రీనివాస ఇంజనీరిం గ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు అన్ని పండుగల లోకెల్లా సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైంద న్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోగిమం టలు వేసి సంబరాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప స్పోర్ట్స్‌ : కడప నగరం పక్కీరుపల్లెలోని శ్రీవి వేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సం బరాలు అంబరాన్ని తాకేలా సాగాయి. కళాశాల యువతులు సంప్రదాయ వస్త్రధారణలతో రంగవ ల్లులు వేస్తూ పోటీపడ్డారు. అనంతరం కోలాటాలు, శాస్త్రీయ, సినీగీతాలకు నృత్యాలు చేశారు. గొబ్బెమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. కళాశాల కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్. మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ డా. ఎ.పి. మధుసూదన్‌రెడ్డిలు కళాశాల ఆవరణం లో భోగిమంటలు వేసి సంక్రాంతి పండుగ విశిష్ట తను వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు విచ్చేసిన వైవీయూ సహ ఆచార్యులు డా. కె. లలిత, సహాయ ఆచార్యులు డా. ఎస్. సునీతలు రంగవ ల్లులు తిలకించి విజేతలకు బహుమతులు అందజే శారు. అనంతరం అతిథులందరూ గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ సి. నాగమణి, దాదాఖలందర్, అధ్యా పకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



సంఘ నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధకశాఖ అధికారి శారదమ్మ

కడప అగ్రికల్చర్‌: అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శారదమ్మ తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాలో పశు సంపద అభివృద్ధికి ఉద్యో గులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సభ్యులు చాంద్‌బాషా, జూనియర్– వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నందాల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సదాశివయ్య, జిల్లా నాయకులు బాబు నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, శివ లక్ష్మమ్మ, వరదయ్య, పెంచ లీలావతీలతోపాటు లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నాయకులు భాదర్ బాబు, సాల్మన్ రాజు తదిత రులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధకశాఖ అధికారి శారదమ్మ

ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్స్ వెటర్నేరి యన్స్ ఫెడరేషన్(ఏపీఎన్జీవీఎఫ్) డైరీ, క్యాలెండ ర్‌ను శుక్రవారం ఏపీఎన్జీవీఎఫ్ జిల్లా చైర్మన్ నం ద్యాల రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని డా. ని శారదమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీఎన్జీవీఎఫ్ డైరీ ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానందుడు



యువజన దినోత్సవ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులు

కడప స్పోర్ట్స్‌: యువతకు స్వామి వివేకానందుని మార్గం ఆదర్శప్రాయమని స్టెప్ సీఈఓ సి. సాయి గ్రేస్ పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని హజరత్ ఆయేషా జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముందస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా సీఈఓ మాట్లాడుతూ దేశవిదేశాల్లో మనదేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అన్నారు. ఆయన బోధనలు యువ తను సన్మార్గంవైపు నడిపిస్తాయన్నారు. జిల్లా యువ జన సంక్షేమాధికారి ఎన్. ఇమ్రాన్ మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస ప్రియశిష్యుడైన స్వామి వివేకానందుడు అత్యంత ప్రభావశీలి అని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ సుల్తాన్ మొహిద్దీన్, ప్రెసిడెంట్ యాసీన్‌బాషా, ప్రిన్సిపాల్ కె. హసీనాబేగంలు జాతీయ యువదినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు, నారాయణ, నాగయ్య, అబ్బాస్‌అలీ, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్‌: నేటి యువత స్వామి వివేకానం దను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది రామమోహన్, వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ రమ ణారెడ్డిలు అన్నారు. జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో తయారుచేసిన పోస్టర్లను శుక్రవారం న్యాయవాది వి. రామ మోహన్ కార్యాలయంలో వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్, కరిముల్లా పాల్గొన్నారు.

పార్టీని విజయతీరాలకు చేరుద్దాం



జిల్లా కమిటీలో పదవులు పొందిన వారిని సత్కరిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్‌: సమిష్టి కృషితో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీని విజయతీరాలకు చేరుద్దామని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా పిలుపుని చ్చారు. శుక్రవారం స్థానిక తన కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీలో నూతనంగా పద వులు పొందిన జిల్లా అధికార ప్రతినిధి పి. జయచం ద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బం గారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శులు ముని శేఖర్ రెడ్డి, రమేష్‌రెడ్డిలకు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం తమకు పదవులు రావడానికి సహకరించిన మాజీ డిప్యూటీ సీఎంను వారు ఘనంగా సన్మానించి కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు ఈ పదవులు ఇచ్చారని, క్రమశిక్షణతో పనిచేసి పార్టీకి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చినా విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షఫీ, అజ్మ తుల్లా, నాయకులు రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హక్కుల సాధనలో ఆల్‌మేవా కృషి అభినందనీయం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా మైనారిటీ అధికారి షేక్ ఇమ్రాన్ తదితరులు

కడప ఎడ్యుకేషన్‌: మైనారిటీ ఉద్యోగుల హక్కుల సాధనలో ఆల్ మేవా : కృషి అభినందనీయమని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ ఇమ్రాన్ పేర్కొన్నారు. శుక్రవారం కడప కలెక్టరేట్ లోని డి.ఎమ్.డబ్ల్యూ కార్యాలయంలో జిల్లా ఆల్ మేవా అధ్యక్షులు ఖలీల్‌బాషా ఆధ్వర్యంలో ఆల్ మేవా రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్. ఎస్.ఎ.ఎస్.పరూక్, యస్‌టీయు జిల్లా అధ్యక్షులు ఖలీయస్ బాష, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్. ఇమ్రాన్‌ చేతుల మీదుగా ఆల్ మేవా నూతన క్యాలెండర్ -2025 ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సన్నావుల, జిల్లా ప్రధాన కార్యదర్శి నజీర్ బాష, కార్యవర్గ సభ్యులు హబీబుల్లా, షఫ్రుద్దీన్, ఖాజా మైనుద్దీన్, మహబూబ్ బాషా, అజ్మతుల్లా ఖాన్, ఫయాజ్ బేగ్, ఇక్బాల్ బేగ్, డేవిడ్, కలీముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయకర్తలుగా ఉండాలి

కడప ఎడ్యుకేషన్‌: విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కళాశాల అధ్యాపకులతోపాటు తల్లిదండ్రులు సమన్వయకర్తలుగా ఉండాలని కేఎస్ఆర్ఎం ఇంజ నీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాయపాటి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం కందుల శ్రీనివాస సంస్థలలో థర్డ్ ఇయర్ బీటెక్ విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల ప్లేస్‌మెంట్ అండ్ మేనేజ్ మెంట్ ఇంటరాక్షన్ మీట్ జరిగింది. ఈ కార్య క్రమంలో కేఎస్ఆర్ఎం ప్రిన్సిపాల్ రత్నమ్మ , కళా శాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి, వివిధ విభాగాధి పతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొ న్నారు.

వైఎస్సార్ సీపీ కడప నగర అధ్యక్షుడిగా అంజద్‌బాషా



కడప కోటిరెడ్డిసర్కిల్‌: వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కడప నగర అధ్యక్షులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషాను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యా లయం ఉత్తర్వులను జారీ చేసింది.

ఎల్ఐసీ పెన్షనర్లకు అప్డేషన్ అవసరం



ధర్నా నిర్వహిస్తున్న ఎల్ఐసీ పెన్షనర్లు

కడప కల్చరల్‌: కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ సిబ్బందికి అమలు చేస్తున్నట్లు ఎల్ఐసీ పెన్షనర్లకు కూడా సిబ్బందికి వేతన సవరణ జరిగినప్పుడు పెన్షన్ సవ రణ చేసి పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలని పెన్షనర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి సుధీర్ అన్నారు. స్థానిక ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం ఎదుట అధ్యక్షులు నీలాపాల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దీనివల్ల పెరుగుతున్న ధరల తాకిడిని తట్టుకోవడానికి వీలవుతుందన్నారు. దీనితోపాటు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పెన్షనర్లకు క్యాష్ మెడికల్ బెనిఫిట్, ఎక్స్‌గ్రేషియా డీఏ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ నాయకులు శంకర్రావు, చంద్రశేఖర్ రెడ్డి, అజయ్, కస్తూరి, పకీ రయ్య, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూయాక్టివ నూతన వాహనం ఆవిష్కరణ



నూతన వాహనాన్ని ఆవిష్కరిస్తున్న డీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్‌: కడప నగరంలోని వీకే హోం డా షోరూంలో శుక్రవారం న్యూ యాక్టివ 125 సీసీ ఓబీడీ 2బీ ద్విచక్ర వాహనాన్ని డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 సీసీ సామర్థ్యం, రెండు వేరియంట్స్‌ను నూతన వాహనంలో అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇం దులో సరికొత్త ఫ్యూచర్స్ ఉన్నాయన్నారు. ముఖ్యం గా టీఎఫ్‌టీ మీటర్, వెదర్, బ్లూటూత్, టర్న్ బై టర్న్ నావిగేషన్, మిస్డ్‌కాల్ అలెర్ట్స్, కాల్ ఐడీ, మ్యూజిక్, ఎస్ఎంఎస్, వాట్సాప్ అలెర్ట్స్, యూ ఎస్‌బీ ఛార్జింగ్ పాయింట్, స్మార్ట్ కీ టెక్నాలజీలు ఉన్నాయన్నారు. దీంతోపాటు యాక్టివా 160, ఎస్పీ 125, ఎస్పీ 160 సరికొత్త ఫ్యూచర్ వాహ నాలు కూడా ప్రజల కోసం సిద్ధంగా ఉన్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వల్లా శేఖర్‌రెడ్డి, జీఎం ఎంవీఎస్ ఇర్ఫాన్, సేల్స్ మేనేజర్ మనోజ్ కుమార్, చెన్నూరు శ్రీనివాసులురెడ్డి, సేల్స్, సర్వీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంలో విద్యుత్ ఉత్పాదన తక్షణమే ఆపాలి

కడప సెవెన్‌రోడ్స్‌/ కడప వైఎస్ఆర్ సర్కిల్ : రాయలసీమ తాగు, సాగునీటి అవసరాలను దృ ష్టిలో ఉంచుకుని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రభు త్వాలు శ్రీశైలం జలాశయంలో చేపడుతున్న విద్యుత్ ఉత్పాదనను తక్షణమే ఆపాలని రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎన్.రవిశంకర రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం శ్రీశైలంలో 103 టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. ఎప్ప టికీ 80 టీఎంసీల నీరు నిల్వ ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు విద్యుత్ ఉత్పా దన ద్వారా నీటిని తోడేస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ ఉత్పాదన వల్ల రోజుకు ఒకటిన్నర నుంచి రెండు టీఎంసీల వరకు నీరు కిందికి వెళ్లిపోతోందన్నారు. నాగార్జున సాగర్ నిండుకుండను తలపిస్తోందని, ప్రస్తుతం 250 టీఎంసీల నీరు ఉందని పేర్కొ న్నారు. ఆ నీటిని తెలంగాణ ప్రభుత్వం పులిచింత లకు తరలించి అక్కడ కూడా 45 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నీరు నిలువ ఉంచారని తెలిపారు. ఒకవైపు రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో నింపకుండా విద్యుత్ ఉత్పాదనతో కిం దికి వదిలేయడం అన్యాయమన్నారు. రాసున్న వేస విలో ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండబోతున్నారు. ప్రభుత్వం విద్యుత్ ఉత్పాదన ఆపకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ప్రతా ప్‌రెడ్డి, సిద్దరామయ్యలు పాల్గొన్నారు.

పంటలకు పరిహారం ఇవ్వాలి

కడప సెవెన్‌రోడ్స్‌ : గత డిసెంబరులో జిల్లాలో సం భవించిన ఫెంగల్ తుపాను వల్ల నష్టపోయిన వరి, మినుము, శనగ పంటలకు ఎకరాకు రూ. 20 వేలు చొప్పున పరిహారం ఇప్పించాలని ప్రజాసంఘాల పార్టీ జిల్లా అధ్యక్షులు పుత్తా లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, సెక్రటరీ మునిసుబ్బారెడ్డి, నాయ కులు నీలకంఠారెడ్డి తదితరులు కోరారు. శుక్ర వారం జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌ను కలిసి విన తిపత్రం సమర్పించారు. సూర్యోదీపలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టులో ఎకరాకు రూ. 30 వేలు ఖర్చుచేశామ ని, ఎకరాకు 20 బస్తాలు కూడా దిగుబడి రాలే దన్నారు. మద్దతు ధర కూడా లేకపోవడంతో ఎక రాకు రూ. 20 వేలు నష్టపోయామన్నారు. శనగ పం ట ఎకరాకు 8 బస్తాలు సాధారణ దిగుబడి ఉంటుం దని, కాగా తుపాను వల్ల 2 బస్తాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదు కోవాలని కోరారు.